प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

**తేది :** 14-09-2023

**దిబేచరాజి నాగరిక సహకారి బ్యాంకు లిమిటెడ్,మెహ్సానా జిల్లా, గుజరాత్ పై - భారతీయ రిజర్వు బ్యాకు ఆర్థిక జరిమానా ( పెనాల్టీ ) విధింపు**

భారతీయ రిజర్వ్ బ్యాంకు వారు, "డిపాజిట్ల ఖాతాల నిర్వహణ" విషయములో ప్రాధమిక పట్టణ సహకార బ్యాంకులు, ఇతర బ్యాంకులలో పెట్టే డిపాజిట్లపై జారీ చేసిన నిబంధనలను సక్రమముగా అమలుపరచనందులకు గాను, తమ 22-08-2023 తేది నాటి ఉత్తర్వు ద్వారా ది బేచరాజి నాగరిక సహకారి బ్యాంకు లిమిటెడ్, మెహ్సానా జిల్లా,గుజరాత్ పై రు.2.00 లక్షలు ( అక్షరాల రెండు లక్షల రూపాయలు మాత్రమే ) ఆర్థిక జరిమానా (పెనాల్టీ) విధించడము జరిగింది.

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)( ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది.

చట్ట బద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరు బ్యాంకు తమ ఖాతాదారులతో చేసుకున్న ఒప్పందాలు లేదా లావాదీవీల ప్రామాణికతకు సంబంధించినది కాదు.

## నేపథ్యము

ఈ బ్యాంకు యొక్క 31-03-2022 తేది నాటి ఆర్థిక పరిస్థితి ప్రామాణికముగా రిజర్వు బ్యాంకు వారు చట్ట బద్ధ తనిఖీ నిర్వహించారు .ఆ తనిఖీ నివేదికను,ముప్పు అంచనాల నివేదిక మరియు తత్సంబంధిత పత్రములను పరిశీలించిన మీదట, ఈ బ్యాంకుకు, ఇతర బ్యాంకుల కు మధ్య ఉండవలసిన విచక్షణా యుతంగా నిర్ణయించబడిన కౌంటర్ పార్టీ అత్యధిక ఆర్థిక పరిమితులను ఉల్లంఘించినదని నిర్ధారణకు రావడం జరిగింది తదనుగుణంగా,పైన పొందుపరచిన అవకతవకలు జరిగినందులకు గాను, భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలు పాటించనందులకుగాను ఈ బ్యాంకుపై

ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వ వలసినదిగా బ్యాంకు కు నోటీసు ఇవ్వడమైనది.

ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట, రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్ధిక పరమైన జరిమానాను విధించడమైనది .

**యోగేష్ దయాళ్**
చీఫ్ జనరల్ మేనేజరు

**పత్రిక ప్రకటన విడుదల 2023-24/922**